# నిర్మాణాత్మక మూల్యాంకనం (ఫార్మేట్ అసెస్మెంట్)

ఫార్మేట్ మదింపు ప్రతి సంవత్సరం 4 సార్లు క్రింది మాసాలల్లో నిర్వహించాలి.

Fa1 జూలై, Fa2 ఆగష్టు, Fa3 నవంబర్, Fa4 ఫిబ్రవరి.

## మదింపు సాధనాలు :

1. రాత పరీక్ష
2. ప్రాజెక్టు పని
3. ఇతర సాధనాలు (ఉపాధ్యాయ డైరీ, విద్యార్థి డైరీ, నోటు పుస్తకాలు,

   ఫోర్టుఫోలియోలు, ఆసైన్మెంట్లు…..)

## 1. రాత పరీక్ష నిర్వహించు విధానం :

- ఆయా మాసాలల్లో నిర్దేశించబడిన పాఠాలలోని అంశాలపై సాధ్యమైన విద్యాప్రమాణాల ఆధారంగా ప్రశ్నలను రూపొందించి పరీక్ష నిర్వహించాలి.

విద్యాప్రమాణాల ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు విద్యార్థులు ఇచ్చే సమాధానాలను 5 పాయింట్లలను ఆధారంగా మదింపు చేసి A+ నుండి C వరకు గ్రేడు ఇవ్వాలి. ప్రమాణాల సగటు గ్రేడును రాత పరీక్ష యొక్క గ్రేడుగా నిర్ధారించాలి. ఉదా॥ ఆగష్టు మాసాంతం నిర్వహించిన పరీక్షలలో 3 విద్యాప్రమాణాలపై నిర్వహించినచో

మొదటి విద్యాప్రమాణం B+ రెండవ విద్యాప్రమాణం C మూడవ విద్యాప్రమాణం A గ్రేడు ఇవ్వబడినచో రాత పరీక్ష యొక్క

$$\text{మొత్తం గ్రేడు} = \frac{(B) + C + A}{3} = \frac{2+0+3}{3} = 1.66 = B+$$

## 2. ప్రాజెక్టు పనుల నిర్వహణ గ్రేడింగ్ :

❖ ఆయా మాసాలకు చెందిన పాఠ్యాంశాల ఆధారంగా విద్యార్థులకు ప్రాజెక్టు పనులు ఇవ్వబడితాయి. విద్యార్థులు ఆ ప్రాజెక్టు పనిని పూర్తి చేసి నప్పుడు వారు సాధించిన ఫలితాన్ని ఆధారంగా 5 పాయింట్ల స్కేలుపై A+ నుండి C వరకు గ్రేడును నిర్ధారిస్తారు.

ఉదా॥

ఆగష్టు మాసాంతం 1 విద్యార్థి తన అధ్యయనంలో పొందిన ప్రాజెక్టు ఫలితం యొక్క గ్రేడు అత్యుత్తమంగా ఉంటే A+ అవుతుంది.

## 2. ఇతర సాధనాలు

❖(ఉపాధ్యాయ డైరీ, విద్యార్థి డైరీ, నోటు పుస్తకాలు, ఫోర్టుఫోలియోలు, ఆసైన్‌మెంట్లు….. ) గ్రేడింగ్ విధానం.

ఆయా మాసాలలోని పాఠాలలోని అంశాలపై విద్యార్థుల అభ్యసనను మెరుగుపర్చే సందర్భంలో పై తెల్పిన సాధనాల ద్వారా అంచనా వేయుటకు గానూ ఉపాధ్యాయులు అవకాశం కల్గినన్ని సాధనాలు ఉపయోగించుకోవచ్చు. ఉదా॥ నోటుపుస్తకాలు, పిల్లల డైరీ, ఆసైన్‌మెంట్….. వీటి ఫలితాలను కూడా 5 పాయింట్లు స్కేలు ఆధారంగా A+ నుండి C వరకు గ్రేడు నిర్ధారించాలి.

## గ్రేడింగ్ విధానం :

విద్యార్థి సాధనాల వారీగా పొందిన గ్రేడ్లు

1. సాధనం 1 గ్రేడు A+ ......... 4
2. సాధనం 2 గ్రేడు B ......... 1
3. సాధనం 3 గ్రేడు B+ ......... 2

మొత్తం పై పాయింట్లు 7

మొత్తం గ్రేడు = 7 /3 = 2/3 = B+

## ఫార్మేట్ గ్రేడు నిర్ధారణ :

1. రాత పరీక్ష గ్రేడు B+ = 2
2. ప్రాజెక్టు పని గ్రేడు A+ = 4
3. ఇతర సాధనాల గ్రేడు B+ = 2

మొత్తం పాయింట్లు = 8

మొత్తంపై గ్రేడు = 8/3, = 2/66, = A గ్రేడు

ఒక విద్యార్థి యొక్క ఫార్మేట్ పరీక్ష యొక్క గ్రేడు = A

## విద్యార్థి గ్రేడు :

పై విధంగా ఒక విద్యార్థి విషయాల వారీగా సాధించిన గ్రేడుల పాయింట్ల సరాసరి ఆధారంగా ఆ విద్యార్థి యొక్క ఫార్మేట్ గ్రేడు నిర్ధారింపబడుతున్నది.

ఒక నాలుగవ తరగతి విద్యార్థి యొక్క ఫార్మేట్ గ్రేడును పరిశీలించుదాం. తెలుగు B+ పాయింట్లు 2,

గణితం B పాయింట్లు 1

ఆంగ్లం A+ పాయింట్లు 4

ప.వి A+ పాయింట్లు 3

మొత్తం గ్రేడు = 2+1+4+3 = $\frac{10}{4}$, = 2.5 = గ్రేడు

## తరగతి గ్రేడు :

పై విధంగానే తరగతిలోని విద్యార్థులందరూ సాధించిన గ్రేడుల యొక్క సగటును తరగతి మొత్తం గ్రేడుగా నిర్ధారించాలి.